# అప్సరస యిటైన్

పూర్వము 'మిడర్' అనేరాజు వుండేవాడు. అతడు చాలా అందగాడు. అతడు యీ లోకంలో కాదు నివసించేది; చాలా చక్కనైన, అందమైన ప్రదేశంలో నివసిస్తూ వుండేవాడు. అంటే అక్కడి జనులకు మనలోకంలో మాదిరి, చావు బ్రతుకులు గాని, అనారోగ్యంగా వుండటంగాని, విచారంగా వుండటంగాని వుండవు. వారు సర్వకాల సర్వావస్థలయందు సంతోషాన్నే అనుభవిస్తూ వుండేవారు. అచట చాలా రకములైన పూలు పూచేవి. ఆ పూలు మనం ప్రతిదినం చూస్తూన్న పూలవలెగాక కాంతివంతంగా వుండేవి. అక్కడి పక్షులు చెవులకింపైన పాటలు పాడుతూవుంటై. ఆలోకమే దివ్యలోకం.

అటువంటి వాతావరణంలో 'మిడర్' చక్కగా, అందంగా వుండే సహచరులమధ్య నివసిస్తూ వుండేవాడు.

'మిడర్' భార్య అచట నివసించే ఆడవాళ్ళందరిలోకి చాలా అందకత్తె. ఆమె ఎంత అందంగా వుంటుందో నేను వర్ణింపలేను. ఆమె ఎల్లప్పుడు, తాను చాలా సుఖంగా వుండి, తన ప్రక్కనుండే వారు గూడ సుఖంగావుండాలని కోరేది. ఆమె చంద్రునివలె ప్రకాశిస్తూ వుండేది.

ఆమెపేరు యిటైన్. 'మిడర్' 'యిటైనే' ను మనసారా ప్రేమించాడు. అతను యిటైన్‌ను వదలి ఒక్కక్షణం గడపలేనంతగా ప్రేమించాడు. వారిద్దరూ ప్రతి దినము ఒకేచోట కూర్చుండేవారు; యిద్దరూ కలసి షికారుగా తమ పూలతోటలో విహరించేవారు. అలా విహరిస్తూ మంచి, మంచి, విన సొంపైన పాటలు పాడేవారు. ఇద్దరూ యిలా సంతోషంగా చిలకా, గోరింకల్లాగా కాలం వెళ్లబుచ్చుతున్నారు.

## కె. ఎ. యస్. వాసన్

కాని ఒకరోజు 'మిడర్' తన భార్య 'యిటైన్'ను వదలి వేటకై అడవికెళ్ళేడు. వెళ్ళేటప్పుడు 'యిటైన్'ను వంటరిగా మాత్రం వదిలివెళ్ల లేదు. 'యిటైన్' స్నేహితురాలు, సహచరి అయిన ఒక ఆమెను 'యిటైన్' దగ్గర వుంచి వెళ్ళేడు. యీమెతల్లి 'యిటైన్'ను చిన్నప్పటినుండి కన్నకూతుగులాగా పెంచింది. కనుక యీమె 'యిటైన్'తో కులాసాగా సంతోషంగా కాలం గడపవలసివుంది— కాని ?

కాని ఆమెకు 'యిటైన్' అంటే ఎందుకో యీర్ష్యగా వుండేది. ఆమె ఎప్పుడూ కోపంగా, విచారంగా వుండేది. ఎందుకంటే ఆమె కూడ మొదటినుండి 'మిడర్' ను ప్రేమించింది. ఆమె తను 'మిడర్'కు భార్యగా వుండాలని ఎప్పుడూ కోరేది. కాని 'మిడర్' ఆమె ప్రేమను తిరస్కరించి 'యిటైన్'ను ప్రేమించాడు. కనుక 'యిటైన్' అంటే ఆమెకు ఎప్పుడూ పడకుండా వుండేది.

ఎప్పుడైతే 'మిడర్' 'యిటైన్'ను వదిలి వెళ్ళిపోయాడో, అప్పటి నుండి ఆమె, 'యిటైన్'తో వంటరిగావుండి, ఆమెకు ఎట్లా బాధకలిగించాలో ఆలోచిస్తూవుండేది. చివరికి ఆమె 'యిటైన్'ను ఎట్లాగయినా చంపాలనుకొన్నది. 'యిటైన్' చనిపోతే 'మిడర్' యిక తన్నే ప్రేమిస్తాడనుకొన్నది.

'యిటైన్' కిటికీవద్ద, తమ పూలతోట చూస్తూ కూర్చునివుంది. అప్పుడామె చాలా సంతోషంగా వుంది. సంతోషంతో ఏదో పాటకూడ పాడుతున్నది. ఆ పాట మెల్లగా, తనలో తానేపాడుకొంటున్నది.

ఇంతలో ఆమె సోదరి మెల్లగా చప్పుడుచేయకుండా బయటికి వెళ్లింది. ఆమె ఒక మంత్రగాడివద్దకు వెళ్లింది. వాడికి మాయవిద్యలు బాగావచ్చును. ఆమె అతనితో తన సంగతంతా చెప్పి, తనకు ఎలాగైనా సహాయంచేయవలెనని మొరపెట్టుకుంది. మంత్రగాడు



'సరే'నని ఆమె వెంట బయలుదేరి వెళ్ళాడు.

వారిద్దరూ మెల్లగా చప్పుడు చేయకుండా గదిలో ప్రవేశించారు. 'యిస్లైన్' అలానే కిటికీ వద్ద కూర్చుని పాట పాడుకొంటూంది. యింతలో మంత్రగాడు ఏదో 'మంత్రపుమాట' పలికాడు.

దాంతో 'యిస్లైన్' కుఏమయిం దనుకొన్నారు? మొదట ఆమె కొద్దిగా చల్లపడ్డది. కాసేపుండి ఆమె మరింత చల్లబడ్డది. తనపాట ఆపుచేసింది. దగ్గరలో 'మిడర్' వుంటే బాగుండు ననుకొన్నది. కొద్ది క్షణాలు గడిచినతరువాత ఆమె బాగా నీరసించిపోయింది!

అప్పుడామె, తన శరీరము కొద్ది కొద్దిగా చిన్నదౌతున్నట్లు తెలుసుకొన్నది. అరె! యింకా చిన్న దౌతున్నది! ఆమెకు చాలా భయంవేసింది. కొద్దిసేపట్లో అసలు కనుపించకుండా పోతానని భయం కలిగింది. ఎవరినైనా సహాయం కోసం పిలుద్దామనుకొన్నది. కాని నోట మాట బయటికి రాలేదు!

కాని మంత్రగాడు, ఆమె దుష్ట సోదరి 'యిస్లైన్'ను చంపలేరు! ఎందుకనుకొన్నారో? అది దివ్య లోకం. అక్కడివారికి చావుల్లేవు. అందుచేత వారు ఆమెని చాలా చిన్నదిగా 'యీగ' అంత చిన్న దిగా చేశారు. కొద్దిక్షణాల్లో ఆమె 'దోమ' కంటె చిన్నదైంది. ఇంకా కొద్దిక్షణాల్లో, ఆమెను మన కంటికి కనపడనంత సూక్ష్మజీవిగా చేశారు. ఎప్పుడైతే ఆమె చిన్న సూక్ష్మజీవిగా మారిపోయిందో 'యిస్లైన్'కు ఒక్కసారిగా భయం కాస్తాపోయింది ఆమె యింక దాన్ని గురించి ఆలోచించటమే మాని వేసింది.

ఒక పెద్దగాలి వీచింది. ఆ గాలి,

ఆమె చిన్నరూపాన్ని ఆ లోకం నించి క్రిందికి త్రోసివేసింది. క్రింద కంటే మానవలోకంలో కన్న మాట.

* * *

# అప్సరస యిక్రైన్

భూలోకంలో ఒకచోట ఒక అడవిలో ఒక కట్టెలవాడు, అతని భార్య ఒంటరిగా చాలాకాలం పట్టి నివసిస్తూవున్నారు. వాళ్ళిద్దరూ సుఖంగా ఏకొరతా లేకుండా నివసిస్తూవున్నారు. కాని వారికి బిడ్డలు లేరు. అందుచేత అతని భార్య ఎపుడూ చాలావిచారంగావుండేది!

ఒకరోజు కట్టెలవాడు మామూలుగా కట్టెలు కొట్టి యింటికి తిరిగి వస్తూన్నపుడు తమ యింటిప్రక్కన ఏదో మెరుస్తూవున్నట్లు చూచాడు. అది బంగారంలా మెరుస్తూంది!

# బొమ్మరిల్లు - కొత్త సీరియల్

# "అన్నా - చిన్నా"

## ఆల్ఫాన్స్ డాడే రచించిన

## THE LITTLE ONE

## నవలకు అనువాదం

ప్రఖ్యాత ఫ్రెంచి నవలా రచయిత ఆల్ఫాన్స్ డాడే కృతి. అన్నదమ్ముల అనురాగబంధం ఈ నవలలోని కథాంశం. ప్రపంచ విఖ్యాతిపొందిన ఈ నవల అనువాదాన్ని జూన్ 23 సంచిక నుంచి ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రికలో సీరియల్‌గా అందించగలమని పాఠకులకు తెలుపుటకు ఆనందిస్తున్నాము. —సంపాదకుడు.

# పంచతంత్రం బొమ్మల కథలు

## లబ్ధనాశము

'పంచతంత్రం'లోని లబ్ధనాశమనే నాల్గవ తంత్రం బొమ్మల కథల సీరియల్ ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రికలో ఈనెల 30 వ తేదీ మొదలు ప్రచురింపబడుతున్నది.

—సంపాదకుడు.

ఎవరో బంగారుముక్కను అక్కడ పారవేసుకొని వెళ్ళారనుకొన్నాడు —కాని ఆ అడవిలోకి ఎవరువచ్చి నట్లు? ఆ ప్రాంతానికి ఇతరులెవరూ వచ్చిన జాడలేదే?

దగ్గిరికిపోయిచూడగా అది ఒక చిన్నపిల్లలా కనపడ్డంతోటే కట్టెల వాడికి పట్టరాని ఆశ్చర్యం వేసింది. ఆ చిన్నపిల్ల, ఏదో కొత్త రకమైన బంగారంలాంటి మెరిసే జుత్తుతో కనిపించేసరికి అతనికి మరింత ఆశ్చర్యంవేసింది. భార్యను పిలిచాడు. తాను ఆ పిల్లను తాకుటకు భయపడ్డాడుకాని అతని భార్య ఆ పిల్లను తన చేతుల్లోకి తీసుకొంది. ఇంతలో ఆ చిన్ని పిల్ల కళ్లు తెరిచింది. ఆ కళ్లు కొత్తగా ఆకాశంరంగువలె నీలంగా వున్నై. వారిద్దరూ ఆ పిల్లను 'యిమైన్' అని పిలిచారు; ఎందుకో వాళ్ళకే తెలియాలా.

'యిమైన్', అట్లా, ఆ కట్టెల వానివద్ద పదిహేనేళ్లువచ్చే వరకు పెరిగింది. ఆమెను తమ స్వంత కూతురుగానే కట్టెలవాడు, వాని భార్య భావించి పెంచారు. వాళ్లు ఆమెను చాలా ప్రేమతో చూచే వారు. ఆమె ఎప్పుడూ ఆడుతూ, పాడుతూ, చంద్రుడిలా ప్రకాశిస్తూ వుండేది.

ఇట్లా, ఆమె, వారితో నివసిస్తూ, రోజు రోజుకు భూలోక రంభలా అవుతోంది!

ఆ కాలంలో, ఆ అడవివున్న దేశాన్ని 'యిచా' అనే ప్రభువు పరిపాలిస్తూవున్నాడు. ఆ ప్రభువుకు భార్య లేదు—బహుశ చనిపోయి



"అసలు సంగతి అది"

వుంటుందేమో నాకు బాగా తెలియదు.

అది 'శరత్' కాలం. ఒకరోజు 'యిచా'కు వేటకు వెళ్ళాలని తోచింది వెంటనే తన సైనికులలో కొంతమందికి తనతో వేటకురమ్మని ఆజ్ఞయిచ్చాడు. ఆ ఆజ్ఞ యివ్వడ మేమిటి సైనికులు కొంతమంది వెంటనే గుఱ్రములెక్కి కొన్ని వేట కుక్కలతో సహా తయారయ్యారు! రాజు వేటకు బయలుదేరాడు.

వారు అడవిలో చాలాదూరం వెళ్లారు. వెళ్లగా, వెళ్లగా, వారు తాము వచ్చిన దారి మరచి

# ★ అప్సరస యిజైన్ ★

పోయారు. వారికప్పుడేమి చేద్దామన్నా తోచలేదు. ఆసమయంలో సైనికులలో ఒకడు ఎక్కడో పొగవస్తున్నట్లు చూచి, "ప్రభూ! యిక్కడెక్కడో దగ్గిరలో యిల్లు వున్నట్టుతోస్తున్న"దని ప్రభువుతో అనేసరికి, వారందరూ, వాడు చెప్పిన వైపు వెళ్ళారు.

అలా వెళ్లగా వారొక యింటిని చూశారు. అదెవరి యిల్లనుకొన్నారు? మన కట్టెలవాడియిల్లే! వారంతా ఆ యింటివైపు వెళ్ళారు. మొదట వారు యింటిదగ్గిరి భావి దగ్గరకు వచ్చారు. అందరికంటె ముందుగా 'యిఘా' వస్తున్నాడు కాబట్టి అతనే ముందుగా 'యిజైన్'ను నూతివద్ద చూచాడు.

అప్పుడామె ఆ భావికి ప్రక్కగా కూర్చుని, అప్పుడే తలంటిపోసుకొన్నది కాబోలు, తనబంగారు జుత్తును ఆరబెట్టుకుంటున్నది. ఆమె మామూలుగానే సుఖంగా పాటపాడుకొంటున్నది. రాజు మెల్లగా ఆమె ముందుకువచ్చి, "మేము వచ్చినదారి మరచి పోయాము. దయచేసి యీపూటకు మీ యింట్లో వుండనిస్తావా?" అని ఎంతో వినయంగా అన్నాడు. అపుడు 'యిజైన్' తలఎత్తి, ఆ క్రొత్తవానిని చూచి చాలా ఆశ్చర్యపడింది. ఆమె కట్టెలవాణ్ణి అతని భార్యనితప్ప యింకెవరిని ఎరుగదు. ఆమె తన నీలి కళ్లతో ఆ క్రొత్తవానినిచూచింది.

రాజు అప్పటి కప్పుడే, ఆమెను ప్రేమించాడు! అతని నోటినుండి ఒక్కమాటకూడ బైటికి పెగల్లేదు! అత నెక్కడో విహరిస్తున్నట్లున్నాడు! కొంతసేపటికి అతను తెలివి తెచ్చుకొని, "ఎవరునీవు? ఎవరికుమార్తెవు నీవు? నీవు నిజంగా, నా ప్రజలలో ఒకర్తెవేనా? నీవు యిచట ఒంటరిగా నివసిస్తున్నావా?—నే నింతకు ముందెన్నడూ నిన్ను చూడలేదే?"

ఆమె జవాబుచెప్పకుండా వారందరిని, తనయింటికి తీసుకొని వెళ్లింది. అపుడు రాజు తానామెను పెళ్లిచేసుకుంటానని ఆమె తండ్రిని, అడిగాడు, "నేను ఆమెకంటె పెద్దవాడను. మీరు చాలా బీదవారని నాకు తెలుసు కాని నేనామెను ప్రేమించాను ఆమెను నేను రాణిగా చేస్తాను," అని కట్టెల వాడితో అన్నాడు. కట్టెలవాడు, అతనిభార్య రాజుగారి యిష్టం ప్రకారం చేయ నిశ్చయించారు. వారు 'యిజైన్'ను చివరిసారిముద్దు పెట్టుకొని రాజుగారి వెంటపంపేరు.

* * *

మహారాజు 'యిజైన్'ను అంతఃపురంలోవుంచాడు. ఆమెదగ్గర కొంతమంది పరిచారికలను వుంచాడు. ఆ పరిచారికలు 'యిజైన్'ను మంచి పట్టుచీరెలతో శృంగారించి తళతళ మెరిసే మణులతో అలంకరించారు. బంగారుజుత్తును దువ్వి, అందమైన పూలచెండ్లు అమర్చారు! అపుడామె అందం వర్ణింప తరముగాదు!

ఆరోజే వివాహదినం. 'యిఘా' ఒక గొప్పవిందు ఏర్పాటు చేశాడు. పలువురను ఆహ్వానించాడు. అందరు తమ, తమ భార్యలతో హాజరైనారు. వారందరూ "మేమెప్పుడూ యింత అందకత్తెను చూడలేదు. నిజంగా మహారాజు భార్య అంతటి అందకత్తె యీ భూలోకంలో లేదు" అని ఆశ్చర్యపడ్డారు.

మహారాజు ఎల్లప్పుడు 'యిజైన్'ను ప్రేమిస్తాడు ఎందుకు? ఆమె చాలా నెమ్మదైన మనిషి, మంచి స్వభావము, నడత కలది. ఎప్పుడూ నవ్వుతూ వుంటుంది. ఎప్పుడూ తను సుఖంగా వుండి తన సహచరుల సుఖంకూడ కోరుతుంది. మహారాజంటే చాలా భక్తిశ్రద్ధలతో ప్రవర్తించేది.

మరైతే యిజైన్ సుఖంగా వుందా? ఎందుకుండదు? ఆమెకేం లోటు? 'యిఘా', ఆమె అంటే ఎంతో ప్రీతిగా వుండేవాడు. ఆ అంతఃపురంలో ప్రతివారికీ ఆమె అంటే ప్రీతి. తరచు మహారాజు విందులు ఏర్పాటుచేస్తూండటం మూలాన అనేకరాజులు హాజరై ఆమె అందాన్ని మెచ్చుకుంటూ వుండేవారు.

ఇట్లా సుఖంగా 'యిజైన్', ఆమెభర్త 'యిఘా' ఒక సంవత్సరం గడిపారు.

కాని ఒక సంవత్సరం జరగంగానే ఎందుకో యిజైన్ ఏవో క్రొత్తక్రొత్త కలలు కనడం మొదలెట్టింది. ఎవరో, ఆమెదగ్గరికి వచ్చినట్లు ఆమెచేతిని తన చేతిలోకి తీసుకొని ఏదో మాట్లాడినట్లు ఆమె

కలలు అనేకసార్లు కన్నది. అటువంటిసమయంలో లేచిచూచేది. కాని ఎవరూ కనబడేవారు కాదు! కాని ఆమెకు భయం కలిగేది! ఈ సంగతి మహారాజుతో చెప్తే, "ఆ! అవేవీ జరిగేవికాదు. ఏవో పిచ్చి కలలు వస్తుంటాయి పోతుంటాయి. మనం వాటిని లెక్కచేయకూడ" దని భార్య భయం వారించాడు. తన సేవకులతోను, అక్కడవున్న పరిచారికలతోను, "మీరు యిక నుండి ప్రత్యేకశ్రద్ధ తీసుకోవా"లని హెచ్చరించి వెళ్లిపోయాడు.

* * *

మహారాజు తాను 'యిబైన్'ను పెండ్లాడి సంవత్సరము పూర్తయినందున ఒక గొప్ప విందు ఏర్పాటు చేస్తున్నానని, అందుకు రాజులు, రాజకుమార్తెలు, రాణులు, ముఖ్యమైనవారువచ్చి విందులో పాల్గొనవలెనని ప్రకటించాడు.

కాని 'యిబైన్' చాలా భయపడింది. ఎందుకంటే ఆమె యింకా కలలు కంటూనేవున్నది. ఆమె తన భర్తతో తనని విందులో పాల్గొనకుండా చేయమని ప్రార్థించింది. అతడు మెల్లగా, "కొద్దిసేపుమాత్రం నీవు విందులో పాల్గొనరావా? నీవు శ్రమ అని అనుకొన్నప్పుడు నీ గదిలోకి నీవు వెళ్లవచ్చు. నేను నాసైనికులకు, ప్రతి ద్వారము కాపలా కాయమని యిపుడే ఆజ్ఞ యిస్తాను. ప్రతిరోడ్డు కాపలా కాసి, క్రొత్తగా కనుపించినవాడినిగాని, విందుకు ఆహ్వానింపబడనివాడినిగాని అంతఃపురం ఛాయలకే రానీయకుండా చేస్తాను. సరేనా!" అని భార్యతో అనంగానే, 'యిబైన్'కు భయంపోయి విందుకు తప్పక వస్తానని వాగ్దానం చేసింది.

* * *

విందు జరుగుతూవుంది సలక్షణంగా. ఆస్థానపు నాట్యకత్తెలు పాటలు పాడుతూ నృత్యం చేస్తున్నారు. వారు పాడే పాటలన్నీ 'యిబైన్'ను మెచ్చుకుంటూనే పాడుతున్నారు. 'యిబైన్' అంత అందకత్తె యీ భూలోకంలో లేదని వారి పాటలసారాంశం. అంతా ఆపాటలు వింటూ ఆ సభలోకివచ్చిన క్రొత్తవానిని చూడలేదు. ఇంతలో సేవకులలో ఒకడు "ఎవరీతడు? అని కేకవేయగా, యింకొకడు నీ వెలా వచ్చావు లోనికి?" అని అరిచాడు.

ఆ వచ్చినవ్యక్తి చాలా పొడుగరి. అతను ధరించిన వస్త్రములు కనుబడకుండా, ఒక పెద్దషెర్వాణీ లాంటిది కాళ్లనుండి, మెడవరకు ధరించాడు. అతనికి బంగారు జుత్తు వుంది. ఒక చిన్న కిరీటం ధరించి, ఎడమచేతిని ఖడ్గము పై వుంచి నిల్చొనివున్నాడు.

రాజు యిథా కోపంతో నిల్చొన్నాడు. పెద్దగా తన సైనికులతో, "వానిని దగ్గరకు రానీయకండి. ఆపండి. ఆపండి!" అని అరిచాడు. సైనికులు అతనిని ఆపుటకు ప్రయత్నించారు. కాని ఒకరితరువాత ఒకరు, వానిని తాకగానే, వారి కుడిచేతులు నీరసంగా అయి ప్రక్కకు పడిపోవడం మొదలు పెట్టాయి.

ఆ క్రొత్తవ్యక్తి మెల్లగా మహారాజు నిల్చొన్నచోటికివచ్చి నిలబడ్డాడు. 'యిథా' "నీవు లోనికి ఎలా వచ్చావు? క్రొత్తవాళ్లనెవరినీ లోనికి రానివ్వకూడదని ఆజ్ఞ యిచ్చానే ఎవరునీవు? నీపేరేమిటి? ఎక్కడనుండివచ్చావు?" అని పెద్దగా కేకలు పెట్టాడు.

ఆ క్రొత్తవ్యక్తి ఎంతమాత్రము భయపడలేదు. పైగా నవ్వి, "నేను వచ్చిన ప్రదేశం యిచటినుండి చాలాదూరము వుంది! నా పేరు చెపితే, అది మీకు చాలా క్రొత్తగా వుంటుంది," అని సమాధానమిచ్చాడు. ఈ సమాధానానికి రాజు వుగ్రుడయ్యాడు. చివరికి, "ఎందుకొచ్చావ్?" అన్నాడు.

"మీతో జూదమాడటానికి."

"ఆమాట అనటానికి ఎంత సాహసం" అని రాజు కోపంతో కంపించిపోయాడు.

"జూదమాడుటలో యీ రాజ్యంలో అంతా మీ తరువాతేగా! నాతో ఆడుటకు ఏమైనా భయపడుతున్నారా?" అని క్రొత్తవాడు నవ్వుతూ అన్నాడు.

మహారాజు రెండు విధాలుగా గర్వపడ్డాడు. ఒకటి, తను ఆ భూభాగం అంతటిలోను అందకత్తె అయిన యిబైన్‌ను భార్యగా చేసుకొన్నాడు. రెండవది ఆ దేశంలో తనే గొప్ప జూదగాడు.

కాని ఎంత గర్వపడ్డా ఎందుకో,

జులై 1954 సంచికనుంచీ ప్రచురణ

అభిసారిక

సచిత్ర విచిత్ర మాసపత్రిక

ఎడిటర్ : ధనికొండ

వివరాలకు : అభిసారిక కార్యాలయం

4, బాబు మొదలి వీధి, మద్రాసు-17.



ఇంటికి వెలుగు

ఫోటో: సత్యం (మద్రాసు)

# ★ అప్సరస యుక్రైన్ ★

ఆ వచ్చినవ్యక్తితో జూదమాడ దలచలేదు! అతనితో ఆడుటవలన చాలా ప్రమాదము సంభవిస్తుం దని తెలుసు 'యుఘా' కు.

చివరికి "నాదగ్గిర యిప్పుడు జూదమాడే బల్ల లేదే!" అని తప్పించుకోదలచాడు. కాని ఆ వచ్చిన వ్యక్తి నవ్వి తన అంగీలోనుండి ఒక జూదపుబల్ల దానికి కావలసిన వస్తువులు బయటికి తీశాడు. ఆబల్ల చూచేసరికి రాజుకు, తను అందరి ఎదుట ఎగతాళి చేయబడ్డా నని పించింది. వెంటనే, "ఒక్క ఆట ఆడుతాను. నేను గెలుస్తే నీకత్తి నాకియ్యవలెనని" పలికి కూడ రాజు ఆటఆడ నిశ్చయించాడు.

ఆ వచ్చినక్రొత్తవ్యక్తి "అలాగే యిస్తా" నని వాగ్దానంచేసి ఆట ఆడటం మొదలు పెట్టేడు!

మొదటి ఆట యుఘా తగు శ్రద్ధతో ఆడి, ఉత్సాహంగా గెలిచాడు.

క్రొత్తవ్యక్తి మాట్లాడకుండ తన ఖడ్గముతీసి రాజుగారికి సమర్పించుకొన్నాడు. మహారాజు ఆఖడ్గమును స్వీకరించి చూచేసరికి ఆ కత్తి పిడి మీద రకరకముల అక్షరాలు, బొమ్మలు గీయబడి వున్నై. ఈ గెలుపుతో మహారాజు చాలా గర్వ పడ్డాడు! ఆ కొత్త క్రొత్తవ్యక్తి మెల్లగా "యింకొక ఆట ఆడు దామా మహారాజా" అని ఎంతో వినయంగా అన్నాడు.

"ఓ! దానికేం. యింకొక ఆట ఆడుదాం. నేనేమన్నా పోతపాటున గెలిచా ననుకొంటున్నావా?" అని రెండవఆటఆడ నిశ్చయించాడు!

ఆఆటలోకూడ యుఘా గెలిచాడు.

"ఈసారి మీకేంకావాలి" అని క్రొత్త వ్యక్తి రాజును ప్రశ్నించేసరికి, "నీ తలమీదవున్న ఆ చిన్న కిరీటం నా కిచ్చేయ్" అని అన్నాడు. ఆ వ్యక్తి నవ్వి తన కిరీటం రాజుగారికి సమర్పించుకొన్నాడు.

ఈసారి యుఘా "ఇంకొక ఆట ఆడాలి" అన్నాడు.

రాజుగారు తెలియకగాదు మరల ఆడమన్నది మూడోసారి గెలిచి, అతని ప్రాణాన్నే అడిగి, తనకోపం తీర్చుకోవాలనుకొన్నాడు.

మూడో ఆట ఆడారు కాని యీసారి యుఘా ఓడిపోయాడు. దీనికి యుఘా ఎంతమాత్రము భయ పడలేదు. అతను పోగొట్టుకొన్న ఖడ్గముగాని, కిరీటముగాని అడుగు తాడు యిచ్చేద్దామనుకొని "ఏం కావాలి నీకు" అని అడిగాడు. కాని ఆవ్యక్తినవ్వి తల అడ్డంగా త్రిప్పాడు.

"నాకేమీవద్దు ఒక్కసారి రాణి గారిచేతిని తాకి, ఆమె చెవిలో నాకు తెలిసిన ఒకపాట పాడాలని వుంది" అని రాజుతో అన్నాడు.

కొంచెం సందేహించి యుఘా తనభార్య యుక్రైన్ కూర్చొన్న చోటికివచ్చి "యుక్రైన్! నేనొక పెద్ద తప్పు చేశాను. మూడో ఆట ఆ వచ్చిన వ్యక్తి గెలిచాడు. కనుక అతడు అడిగినది నే నివ్వాలి. అతనిప్పుడు నీచేతిని తాకి ఏదో పాడుతాడుట" అని విచారంగా అన్నాడు.

యుక్రైన్ తలపైకెత్తి తన నీలి కండ్లతో చూచింది: "మరి నా కేమి మాటలేమి? ఆ వచ్చినవ్యక్తి ఎవరు?" అని కంపితస్వరముతో అన్నది.

## చమత్కారిదారి

ఒకరైతు పెద్ద నగరం చూడ్డానికి వచ్చాడు.

అటూ ఇటూ కాస్త తిరిగాక, పోస్టాఫీసుకి వెళదామనుకుని, దారినపోతున్న 'నాగరికుడిని పిలిచి దారి అడిగాడు:

'బాబూ, పోస్టాఫీసుకి దారి తెలుసా?'

నాగరికుడు చమత్కారి.

'ఓ తెలియకేం అమోఘంగా బోలెడు తెలుసు.' అంటూనే గబగబ నడిచి వెళ్లిపోయాడు నవ్వుకుంటూ.

రైతు విస్తుపోయాడు – ముక్కుమీద వేలేసుకుని.

నాలు గడుగులు వేసేవరికి నాగరికుడికి నాలిక కరుచుకోబుద్ధసింది. భారతీయ కర్షకుడికి ఉపకారం చేద్దామనే సత్సంకల్పం కలిగింది.

విసవిసనడిచి వెనక్కొచ్చాడు.

రైతు ముక్కుమీది వేలు ఇంకా అలాగే ఉంది.

"ఏమోయ్ పోస్టాఫీసుకి దారి అడిగావు కదూ?" అన్నాడు.

"అవునండి" అన్నాడు రైతు.

"అయితే చెప్పనా?"

"ఒద్దులెండి." అంటూనే రైతు చకచక నడచి వెళ్లిపోయాడు.

"యిఛా నీ కిష్టము లేకపోతే నేవుండగా నీచేతిని ఎవడూ తాకలేడు" అని అన్నాడు.

కాని యిబైన్ "మీరు మహారాజులు. మీరు ఏది న్యాయమో అది చేయవలె. అతని యిష్టప్రకారమే చేయనివ్వని భర్తతో అన్నది.

వెంటనే క్రొత్తవ్యక్తివచ్చి రాణిచేతిని తన చేతిలోకి తీసుకొని, చాలాచిన్నగా పాటపాడటం మొదలెట్టాడు. మహారాజు యిఛా, అతని ప్రజలు సభికులంతా ఆ పాట విన్నారో లేదో మటుకు నాకు తెలియదు. విన్నా వారు అర్థం చేసుకోలేరా పాటను.

మొట్టమొదట ఆమెకూడా ఆ పాటను అర్థం చేసుకోలేకపోయింది. కాని కొద్దిసేపటికి, ఆమె అతని పాటను అర్థం చేసుకోవడం మొదలెట్టింది. ఎందుకో ఆమె ముఖంలో క్రొత్తఛాయలు కలిగినై! క్రొత్త వ్యక్తి ఇలా పాడుతున్నాడు, "ఎంత అందంగా వుంటుందా దివ్యలోకం! అచటివా రెంత సుఖంగావుంటారు! వారివద్దకువెళ్లి, వాళ్లతో వుండటం నీకిష్టంలేదా! అని ఆ నేకసారు పాడాడు!

యిబైన్ తన పూర్వపు అందమైన లోకం, ఆ వింత పూలు, ఆ పచ్చనిగడ్డి, పొడుగాటిచెట్లు, చెట్లకింపైన పాటలుపాడే పక్షులు, తనని బాగా ప్రేమించిన వ్యక్తి మొదలైనవన్నీ జ్ఞాపకం చేసుకోవటం మొదలెట్టింది.

ఆమెకు మళ్లీ భయమేసింది! తను చిన్నదిగా, చిన్నదిగా మారిపోతున్నట్లనుకొన్నది. ఇపుడామెకు తనఅసలుభర్త 'మిడర్' దగ్గరుంటే బాగుండు ననిపించింది.

కాని 'మిడర్' యిప్పుడామె ప్రక్కనే వున్నాడు. అదిగో, ఆమె చేతిని పట్టుకొన్నవాడే మిడర్.

యిఛాతో గడిపినజీవితం, కట్టెలవాడు, వానిభార్యతో గడిపినజీవితం అంతా యిబైన్‌కు ఒక కలగా అనిపించింది. ఆమె కిపుడు నిద్రనుండి మేల్కొన్నట్లుంది.

ఆమె కిప్పుడు ఎందుకో తెలియనిసంతోషం, ఆనందం కలిగినై. ఆమెకు తను గాలిలో ఎగిరిపోతున్నట్లనిపించింది. ఆమె గాలికన్న తేలికైనట్లుంది. మిడర్ చేతిని పట్టుకున్నది. వారిద్దరూ పైకెగిరారు. అలాగే పైకిపోతున్నారు. కొద్దిసేపటికి వారు భవనపు కప్పుదగ్గరకు వచ్చారు. వారు దేవతలు కనుక, కప్పునుండి దూరి వెలుపలికి వెళ్లిపోయారు.

ఆతరువాత యిఛాగాని, అతని ప్రజలుగాని మళ్లీ 'యిబైన్' ను చూడలేదు.

(ఇంగ్లీషు కథకు అనువాదం)

